# కొండరాజు

**- యస్.యస్. షరీఫ్**

''అమ్మాయ్, రాధా!'' అంటూ మహాలక్ష్మమ్మ ఇంట్లోకి అడుగు పెట్టింది.

ఇల్లు సర్దుతున్న రాధ అనుకోని తుఫాను లాంటి అత్తయ్య రాకకు ఆశ్చర్యపడ్డా, ఆశ్చర్యాన్ని మొహం మీద కనపడనీయకుండా.

''రండి అత్తయ్యగారు. రండి.'' అంటూ వినయంగా లోపలికి ఆహ్వానించి ''కూర్చోండి'' అంటూ సోఫా చూపించింది.

''క్రిష్ణారావెక్కడ? ఆఫీసు నుంచి ఇంకా రాలేదా?''

''అవునండి. ఇంకా ఆఫీసు నుండి రాలేదు. ఇంకో ఐదు పది నిమిషాల్లో పిల్లలూ ఆయన వచ్చేస్తారు.''

''చంటిదెక్కడ?''

''అదిగో నిద్రపోతూంధండి'' అంటూ ఉయ్యాల వైపు చూపించింది.

రాధకు నలుగురు పిల్లలు. నలుగురూ ఆడపిల్లలే. ఒక పాప ఒకటో తరగతిలో, రెండో పాప యు.కె.జి.లో మూడో పాప ఎల్.కె.లో చదువుతున్నారు. నాల్గోది చంటి, ఉయ్యాల్లో నిద్రపోతూ ఉంది.

రాధ అత్తగారు, అబ్బాయి రాక పూర్వమే తానొచ్చిన ఈ విషయం ఏకరువు పెట్టాలని నిర్ణయించుకొంది.

అంతలో రాధ ఫ్లాస్కులోని కాఫీ గ్లాసులో పోసి అత్తగారి ముందు పెట్టింది.

''చూడమ్మాయ్! కూర్చో. బిడ్డలు కలగకుండా ఆపరేషను వేసుకొంటున్నావని అబ్బాయి ఉత్తరం వ్రాశాడు. అందుకనే వచ్చా. మగబిడ్డ పుట్టిన తర్వాత ఆపరేషను వేసుకోవాలంటే. ఇప్పుడు మాత్రం వొద్దు. నా మాట విను.''

''అత్తయ్యా! మీ మాట ప్రతిసారి వింటూనే ఉన్నా. ఇద్దరి బిడ్డల తర్వాతే ఆపరేషను వేసుకొని వుంటే ఈ పరిస్థితి ఒచ్చేది కాదు. చూడండి ఇప్పుడు నలుగురు ఆడపిల్లలు. ఒక్క సంపాదన మీదనే వీళ్ళ పెళ్ళిళ్ళు చేయాలి. పెళ్ళిళ్ళకు ముందు వీళ్ళ చదువులు. తిండి, బట్ట, ఎలా చెప్పండి అత్తయ్య గారు.''

''బాధపడకే అమ్మాయి. నారుపోసిన వాడు నీరుపోయక మానుతాడా! ఎలాగో భగవంతుడు చూసుకొంటాడు అవన్నీ. నా మాట విను. మగపిల్లవాడ్ని కన్న తరువాత నీ ఇష్ట ప్రకారమే ఆపరేషను చేసుకొందువుగాని. ఈ సారికి ఈ ఆలోచన మానేయ్.''

''ఒకవేళ ఈ సారికి ఆపరేషను మానేశానే అనుకోండి. మగపిల్లాడే పుడ్తాడని గ్యారంటీ ఏమిటి.''

''ఈసారైనా పుట్టకుండా పోతాడా. తప్పకుండా పుడ్తాడు. నీవేం బెంగపెట్టుకోకు'' అని భరోసా ఇచ్చింది.

ఆమె వాదనలో బలం లేకపోయినా, నేను పెద్దదాన్ని నా మాట వినాల్సిందే అన్నట్టుగా చెప్పింది మహాలక్ష్మమ్మ.

రాధ మాత్రం తన పట్టు వదల్లేదు.

''క్షమించండి అత్తగారు. మీరెన్ని చెప్పినా నేను మాత్రం ఆపరేషను చేయించుకోవలసిందే అనే నిర్ణయానికొచ్చాను.''

''అదేమిటే. పెద్దల మాటలను ఖాతరు చేయటం లేదు. నువ్వు మరీ తెగించినట్టున్నావు. పుత్రుడు లేకపోతే తండ్రిని పున్నామ నరకం నుండి రక్షించే వాడెవరే. రానీ, వాడు చెప్తా'' అంది కోపంగా మహాలక్ష్మమ్మ కోడలు తన మాటలు ఖాతరు చేయడం లేదనే బాధతో.

అంతలో క్రిష్ణారావు రానే వచ్చాడు ఆఫీసు నుండి.

వస్తూనే చివరి వాక్యాలు వినవే విన్నాడు. కానీ, విననట్టు నటించాడు. విషయం అర్థమయ్యింది. ఇది రెండు సంవత్సరాల నుండి ఎటూ తేలని సమస్య అయింది తనకు.

రాధేమో ఆపరేషను చేసుకొంటానని ఎప్పట్నుంచో మొత్తుకుంటూ ఉంది. అమ్మ కాదంటుంది. అమ్మ మాట వింటూ రావడం తోనే ఇప్పుడు తనకు నలుగురు ఆడపిల్లలైనారు. తల్లి కోరిక కాదనలేడు. ఆమెకు ఒక మనవడు కావాలి. భార్య కోరిక సబబైనదేనని తెలుసు. వస్తూనే ఇద్దర్ని చూస్తూ నిల్చున్నాడు క్రిష్ణారావు. ''ఏమ్మా! ఎప్పుడొచ్చినావని కూడా అనలేదు.''

''ఏమిటలా బెల్లం కొట్టిన రాయిలా నిల్చున్నావు... కూహో. కోడలు ఆపరేషను చేసుకొంటానంటే కాదనలేవురా?''

చివరికి క్రిష్ణారావు ధైర్యం చేసి నోరు విప్పాడు.

''అమ్మా! నా జీతం ఇప్పుడే అంతంత మాత్రంగా సరిపోతూ ఉంది. పిల్లలు పెరిగి పెద్దవారైతే ఎంత ఖర్చు. వాళ్ళ పెళ్ళిళ్ళు... ఎన్నో ఖర్చులు. అందుకే ఇంతటితో పిల్లల్ని కనటం ఆపేద్దామని అనుకుంటున్నాము. నీకు తెలీకుండా చేస్తే నీవు కోప్పడుతావని, నిన్ను ఒప్పించేందుకే ఉత్తరం వ్రాశాను. నీ పట్టు వదలవే అమ్మా'' అన్నాడు క్రిష్ణారావు అభ్యర్థనగా.

కొడుకు కూడా కోడలి వైపే మాట్లాడుతూ ఉంటే మహాలక్ష్మమ్మకు భగ్గుమని మండింది.

''నీ ఇష్టం. నీవేమైనా చేసుకో పెద్దవాళ్ళ సలహాలు నీకు రుచించవు. నా మాట వినకపోతే నీ ఇంటి గడప తొక్కను ఆలోచించుకో చివరి సారిగా'' అంది కోపంగా.

క్రిష్ణారావు క్షణమాలోచించి ''సరేలేవే అమ్మా, నీవు టిఫిను తిందువుగాని'' అంటూ డైనింగు రూమువైపు తీసుకెళ్ళాడు మహాలక్ష్మమ్మని.

ఆ రోజు రాత్రి భోజనాలయిన తర్వాత అత్తగారికి పడకవేసి పిల్లలందర్ని పడుకోబెట్టి క్రిష్ణారావు పక్కకి చేరింది రాధ. కానీ, కోపంగా కూర్చుంది.

''పడుకో రాధ''

''మీరు మీ అమ్మ మాటే విన్నారు. ఏంటండీ, మన పరిస్థితులు తెలిసి కూడా ఇలా చేశారు.''

''రాధా! అమ్మ మాటకి ఊ.. అన్నానే గాని నేనూ ఆలోచిస్తున్నా. ఎలా అమ్మని ఒప్పించాలా అనేది. నాకొక ప్లాను తట్టింది. చూద్దాం మా అమ్మ మీదికి ప్రయోగిద్దాం.''


''ఏంటండి'' అన్నది రాధ ఆత్రుతగా.

ప్లాన్ చెప్పాడతను.

''బాగుంది. చేయండి'' అంది రాధ.

మరుసటి నాడు అన్నీ ఏర్పాట్లు చేసి క్రిష్ణారావు అనుకున్న పథకం ప్రకారం ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

**మయూరి వీక్లీ**



భాగ్యశ్రీ

నేను నాన్ వెజిటేరియన్ తింటాను. నా భర్త హిమాలయ శాకాహారి. ఇద్దరం కలిసి రెస్టారెంట్స్‌కి వెళతాము. ఎవరికిష్టమైనది వాళ్ళు తింటాం.

కొండరాజొకడు ఆ ఇంటి ముందు నిలబడి ఈ ఇంట్లో మహాలక్ష్మి పుడుతుంది. సిరిసంపదలు తెస్తుంది'' అని చెప్తూ నిల్చున్నాడు.

కొండ రాజు చెప్తూ వుండేది విని ఆత్రుతగా బయటకి వచ్చి కొండరాజుని పిలిచింది. కొండ రాజు గేటుదాటి లోపలి కొచ్చి అరుగు మీద కూర్చున్నాడు. ఆ కొండరాజుతో కోడలి చెయ్యి చూడమన్నది. కొండరాజు పరిశీలించి చూస్తూ.

''నీ కోడలికి నలుగురాడపిల్లలున్నారే తల్లి. ఇంట్లో మహాలక్ష్మి కూడా పుట్టబోతూంది'' అనే సరికి.

''సరిగ్గా చూడవయ్యా చేతిని''

''చూస్తానే తల్లి నీ కోడలికి కలగబోయే వారంతా ఆడపిల్లలేనమ్మా అత్తమ్మ'' అన్నాడు.

మహాలక్ష్మమ్మకు ఆ కొండవాని మీద ఈ విషయంలో నమ్మకం కలుగలేదు. తన మనసు చెప్తూ ఉంది ఈ సారి తనకు మనవడు కలుగుతాడని. గంట తర్వాత ఇంకో కొండదొర అటుగా వచ్చాడు. ఆ కొండదొరని పిలిచి కోడలి చెయ్యి చూపించింది. అతనూ అంతా ఆడ పిల్లలే పుట్టబోతారని చెప్పాడు. ఇంకో గంట తర్వాత ఇంకో కొండరాజు, తరువాత మరో కొండరాజు. ఈ విధంగా నలుగురు కొండరాజులు ఒకే విధంగా మహాలక్ష్మమ్మ కోడలికి హస్తసాముద్రికం చెప్పారు.

సాయంత్రం యథావిధిగా క్రిష్ణారావు ఆఫీసు నుండి వచ్చాడు.

సోఫా మీద కూర్చున్న మహాలక్ష్మమ్మ కొడుకును ఆప్యాయంగా పిలిచి ప్రక్కన కూర్చోబెట్టుకుని, ''నాయనా నా కోడల్ని ఆపరేషను చేయించమకోమని చెప్పు'' అంది.

తన పథకం జయించటంతో క్రిష్ణారావుకు లోపల సంతోషంగా ఉన్నా బయటుకు కన్పించనీయకుండా.

''అలాగేనమ్మా నీ మాట ఎప్పుడు కాదన్నాను గనక'' అని వంటింటి గుమ్మంలో నిల్చున్న భార్యవైపు చూశాడు. నలుగురు కొండరాజుల్ని పంపించినది తన భర్తేనని తెలిసిన రాధ తన కళ్ళలోనే కృతజ్ఞత చెప్పింది క్రిష్ణారావుకి.

